# సుబ్బారావోపాఖ్యానం

రచన:
శ్రీ ఎ. వి. సీతారామమూర్తి.

సుబ్బారావు వున్నట్టుండి ఒక్కదూకు దూకేడు_ భీకరంగా అరచి పడీ సముద్రపుటలలలో మరి కొన్ని అలలు!! పడీ పడ్డంతోనే మునిగి లో ఈత కొడుతూ అలా దూరంగా పోయాడు _ నీలమేఘ శ్యాముడు, నీలినింగి, నీలిసముద్రము, కలసిన చోటుకు పోతున్నాడు.

అలసిన సూర్యుడు ప్రభుత్వ గుమాస్తావలె ఎర్రబడి కొండల మీదుగా జారిపోతున్నాడు _ మానవ జీవితపు పరిధిని గుర్తుచేస్తూ_రోజూ తన పనిని తాను నిర్వర్తిస్తూ_

కట్టి భూమికీ, మెత్తటి సముద్రానికి మధ్య స్వచ్ఛమైన తెల్లటి ఇసుక! జీవన సాగరంలో కలిగే కల్లోలంలో తట్టుకోలేని మానవాళి, అనంతమైన సాగరంలో తమ ప్రత్యేకతలను బయటకు వెల్లడి చేయలేని నీటి బిందువులు, స్వచ్ఛమైన యిసుకను జేరి అలసట తీర్చుకొని శాంతిని పొందుతున్నాయి_

సుబ్బారావు మాయమై చాలాకాలమైంది. కాని జాడలేదు! అక్కడక్కడ గాలి బుడగలు, తెల్లటి నురుగ! వెనుక_రోడ్డుపై చెలరేగిన ఎర్రటి దుమ్ము! ఇసుకలో అక్కడక్కడ కనుపించే తళతళలు! సముద్రము మీదుగా భూమిపైకి వస్తున్న చల్లటిగాలి _ గాలిలో పాపం ఎగిరే నీటి తుంపరలు!!

ఇదంతా బీచిలో కూర్చుని తిలకిస్తున్న ప్రేక్షకుడొకడు _ 'ఏం ప్రమాదం లేదుగదా! ఆ మనిషికి' అన్నాడు. అక్కడ కూర్చొని అటువైపే తదేకంగా చూస్తున్న ఒక బుర్ర మీసాలాయనతో_

అదే సందేహం అక్కడున్న చాలమందికి కలగడంతో వాళ్ళంతా బుర్ర మీసాలాయన వంక ఆశతో చూశారు_ఏం చెప్తాడోనన్నట్టు!!

'అబ్బెబ్బె-ప్రమాదమేమీలేదు_ఆయనే వచ్చేస్తాడు_ ఈపాటికి ఎవ్వరికీ కనబడకుండానే యే ఒడ్డో చేరుకునే ఉంటాడు. అలా అని మీరాతనిని చూసి అతనికిదో హాబీ యనిగాని, సర్దా అనిగాని, అనుకోవద్దు! ప్రాణం మీద తీపి ఉన్నవాడూ, జీవితంలో యింకా ఏదో సాధించాలనే కాంక్ష కలవాడూ ఎప్పుడూ ప్రకృతికి విరుద్ధంగా నడవడు_అసలీనికంతా కథవుంది_' అంటూ అగి మీసాన్ని సరిచేసుకున్నాడు _ బుర్రవారు కూడ ఆయన చుట్టూ మూగారు. కథారంభానికి ముందు చిన్న పొడి దగ్గు_(ఊయ కాదని, వృత్తస్టయిలుకే అనీ పాఠకులు గ్రహించాలి.)

\+ \+ \+

సుబ్బారావుని దేముడు సృష్టించి భూలోకానికి పంపుతూ పో చేసేటప్పుడు అతనికి చెప్పవలసినవన్నీ చెప్పీ, నరకాన్నంతా (ధర్మరాజుగారి పర్మిషన్‌తో) చూపించి 'నిన్ను పంపేది దీని బ్రాంచికేసుమా!' అని హెచ్చరించి నాలిక తెరిపించి నిజాన్ని గీకేసి, కాపీలో అబద్ధాన్ని చెంచాడేసి త్రాగించి, ముందుముందు 'అనుభవంగల గుమస్తాలు కావలెను' అనే ప్రకటనార్హతకు చిత్రగుప్తుని చిట్టాల ముందొకసారి కూర్చుండబెట్టి 'ఆహారధాన్యాలు లేని మీ లోకంలో యివే అలవాటు చేసికొని తృప్తిపడు!' అని నాలుగాకులిచ్చి క్రూరత్వాన్నీ ధైర్యాన్నీ ఎక్కువగా చేర్చి క్రిందకు తోసేశారు_

భూలోకంలో పడగానే 'అంచముంటేనే మంచం లేకుంటే నిన్నుంచం_' అనే ధ్యేయంగా పెట్టుకున్న గవర్నమెంటు హాస్పిటల్ తొట్టిలో ఒకమూల కొరిగి నల్లుల్ని, దోమల్ని లెక్కపెటుతున్నట్లుగా చూస్తూ ఉండిపోయాడు_కనీసం సహజత్వం మాటెలావున్నా హాస్పిటల్ వస్నా చూచి యేడవని సుబ్బారావుకి యింకా యమలోకపు జ్ఞాపకాలింకా పూర్తిగా చెరిగి పోలేదన్నమాటే! మరో గంటవరకూ యేడుపే రాలేదుట!

'అదేం? పాపం!' గుమిగూడిన జనాల్లోని ఒక శ్రోత ఆశ్చర్యంగా ముఖం పెట్టి_

'పాపం లేదు_పుణ్యం లేదు' అంటూ కథ కడ్డంతగిలిన ఆసామీ వంక తేరిపారచూసి _ 'అపుడీ బుర్ర నాగన్న, బాలనాగమ్మ, యీ భూలోకాన్ని చూసికొని యీ ప్రపంచ తంత్రాన్నిగూర్చి తెల్సికొనిగాని, హాస్పిటల్‌లోని జనాన్ని. రోగుల్ని, రోగాల్ని చూసిగాని కనీసం చిన్న ఏడ్పైనా ఏడ్వలేకపోడానికి కారణమేదో చెప్పండి?

అంటూ చుట్టూవున్న జనం వంక చూశాడు బుర్ర మీసాలాయన.

శ్రోతలందరూ పెద్ద సందిగ్ధావస్థలో పడిపోయిలేచి

కారణమేమిటి చెప్మా? అని నింపాదిగా తల పైకెత్తి యిబ్బందిగా ఆలోచించడం మొదలెట్టారు.

'పోన్లెండి యిదేం విక్రమార్కుడి కథ కాదు-జవాబు చెప్పి తీరాల్సిన పనిలేదు-తెల్సీ చెప్పకపోయినా మీ తల వెయ్యి చెక్కలుకాదు - అందుకోసం మీ రనవసరంగా తలలు బద్దలు చేసుకో నవసరములేదు-' అన్నాడు కథకుడు సశేషాన్ని పూర్తి చేయనెంచి__

బహుశః: యింత మందిని చూసే ఆ వొచ్చేయేడ్పును మానుకొన్నాడ గాని, యేడవలేక నవ్వలేక మధ్యస్థంగా మౌనంగావున్న లోపల్ని చూసి నేర్చుకున్నాడనిగాని మీ రనుకోవద్దు. ఎందుకంటే - సుబ్బారావుకంతా సహదేవుల్లాగ జరగబోయేది తెల్సు. ఎవరి వేలో కొరికే ఉంటాడు! తన గండంలో చనిపోయే ఏకం సుడిపంటి మేనమామకోసమో ఆ కన్నీళ్ళన్నీ దాచుకొని వుంటాడు. అందుకే యేడ్వలేదు-లేకుంటే యిప్పటినుండీ ఏడుస్తే పెద్దయ్యేసరికి గొంతెండి పోయి, కన్నీళ్ళారిపోయి, 'ఇదేం బ్రతుకురా జీవుడా!' అని యేడ్వడానికి కన్నీళ్ళుండవని మానేసి ఉంటాడు.

పుత్రుడిని ఐదేళ్ళు ఎదగనిచ్చి వాళ్ళనాన్న బళ్ళోవేసి పప్పుబెల్లాలు పంచి బెట్టాడు.-' వెధవ! వీడికిప్పటినుండీ చదువంటే శ్రద్ధే!' అన్న వాళ్ళ బామ్మ మాటలు మరోసంవత్సరంలోనే మనవాడి చెవుల బడ్డాయి.

మన సుబ్బిగాడికి అందరి పుత్రకాయల్లా బొంగరాడదామనిగాని, గాలి పటాలెగరేద్దామనిగాని వుండేది కాదట - ఎంతసేపూ బడి - ఇల్లు - అంతే! కంచం - మంచం మామూలే ననుకోండి! ఇకపోతే! వీడికిదేం బుద్ధి అని మీరడగవచ్చు దానికంతా లిటిగేసమండి మరి! శ్రద్ధగా చదివేడి స్త్రీ వాళ్ళనాన్నలా యే తాలూకాఫీసులోనో, కలెక్టరాఫీసులోనో లేకుంటే ఏ పోస్టాఫీసువారినో వుండొచ్చు కదా అని !!

ఎలాగైతేనేం! పుత్రుడికి ప్రయివేటు గట్రా పెట్టించి బాగా చదివించడానికి నిశ్చయించుకున్నారు తల్లి దండ్రులు-శ్వయం కృషితో, ప్రైవేటు మాస్టారి దయను పాసవుతూ కలసి ఫిఫ్తుఫారం వరకూ వచ్చాడు మన సుబ్రమణ్యేశ్వరస్వామి-

ఫిఫ్తుఫారం ఒడ్డెక్కి చూచేసరికి సుబ్బారావు కళ్ళు తిరగసాగాయి-ఎస్సల్సీ లోతుగాకన్పించింది. ఎలాగైతేనేం వాళ్ళనాన్నందులోకి దింపేశాడు. పాపం ప్రైవేటు మాస్టారుమాత్రం యీసారి చెయ్యి పట్టుకోలేదు.

ముచ్చి ముమ్మారూ గట్టుని ముద్దెట్టుకొని యస్సల్సీ నుండీ గట్టెక్కాడు-తడి బట్టల్లోని సుబ్బారావుకి లోకాన్ని చూసి వణుకు పుట్టింది-కాలేజి సమ్మం మీదొక కాలేజి అన్నిరంగాల్లోనూ అర్హతలు లోటుకావడంలో కనీస వుద్యోగానికి రెండేళ్లలో నాల్గుబాటూ చెప్పు లరగదీసి, బోల్డు యిక్కట్లుయిన్నా సంపాయించి పెద్దరిక మందేవనుతో చిన్న ఉద్యోగాన్ని గటించుకున్నా-

కష్టాలన్నీ రుచిచూసి నోరు చిల్లడిపోయిన సుబ్బారావుకి (యమ) ధర్మరాజాగారు చూపిన నరకం తెలుగు సినిమాల్లోని సూపర్ యింపోజ్ షాట్ మల్లీ కన్పించింది. ప్రేమించిన అమ్మాయిని పెళ్ళిచేసుకోలేక, పెళ్ళిచేసుకున్న అమ్మాయిని ప్రేమించలేక, కనీసం ఫేమిలీ ప్లానింగు విషయంలోనైనా యేకీభవించని భార్యతో యిబ్బందిపడ్తూ చివరకు జీవితం మీద విరక్తికల్గి, విసిగి వేసారై సముద్రపు టొడ్డును కేరినవాడై మన సుబ్బారావు-ప్రాణంమీద తీపివంతటిని చేదుగమార్చుకొని సముద్రపు టుప్పులో లీనం కాబోతూ, ఆగి, విషాదంగా వెనుకకు చూశాడు!!

ఆశ్చర్యం!! వెనుక కూడ సముద్రమే! జీవన సముద్రం అలలుకూడ ఎక్కువే? దేముడిచ్చిన శరీరాన్ని ముక్కలుగా చేయ నవసరంలేకుండా స్వేచ్ఛగా చావటానికి అదే మేలనిపించింది-మనసు మళ్ళింది-శరీరం వెనుకకు తిరిగింది. అంతే సుబ్బారావు నాల్గడుగులువేసి జీవన సముద్రంలోకి ఒక్క ఉరుకుం వురికాడు-

మీసాలాయన ఈ కథ చెప్పి ఆగాడు. 'మరిప్పుడటుగా...' అంటూ అనుమానంతో అడిగాడో శ్రోత-

అందుకేనయ్యా యీ కథంతా-ఆయనిక చావడు-చావలేడు! కనీసం తర్వాత జరగబోయే పోలీసు కేసుకన్నా భయపడి విరమించుకుంటాడు-' అంటూ మీసాలు సవరించుకున్నాడు.

అనుయానం తీరిన ఆసామీ ఆశ్చర్యంగా చూశాడు 'ఇదీ సంగతి' అన్నట్లు అదే కాబోలనుకున్నారు తతిమ్మా ప్రజ!

'అంతా కోతలోయ్! వట్టి కల్పన!' అంటూ పరిగెత్తాడొక పుత్రకాయ-